వృశ్చికరాశి ఫలితములు

ఈ రాశి వారికి గురుడు మే15 నుండి అష్టమ స్థానమైన మిథునరాశి యందు సువర్ణమూర్తిగా అశుభుడుగాను పిదప అక్టోబర్ 18 నుండి డిసెంబర్ 05 వరకు అతిచారం వలన భాగ్యమందు తామ్రమూర్తిగా శుభుడు గాను, ఆపై వత్సరాంతం అష్ఠమమందు తామ్రమూర్తిగా అశుభుడు గాను సంచరించు చున్నాడు . ఇందు వలన పుష్కలమైన ఆయుర్దాయము ఆరోగ్యము ఉన్నత ఆలోచనలతో ఉత్తమ ఆశయములు నెరవేరునట్లు ఫలితములనిచ్చును. ఇవియే కాక కొన్ని దుష్ఫలితాలు కూడా వున్నవి.

శ్లో॥ చోరాగ్ని నృపభీతిశ్చ గాత్ర గాంభీర్య నాశనం |

నిష్ఠురం సాహసం క్రోదమష్ఠమస్తే గురౌభవేత్ ॥

చోరుల వలన, అగ్నిమూలమున, రాజువలన భయము, తేజోహీనము, అధైర్యము, కఠినముగా మాట్లాడుట, హద్దుమీరిని కోపము మొదలగు చెడుఫలితములు కల్గును.

శ్లో॥ కార్యహానిర్మనస్తాపః జ్ఞాతి వ్యాజ్య కలాపకం |

హీన స్త్రీభోగ సంతాపః పంచమస్తే భవేచ్ఛనౌ ॥

శని సంవత్సరమంతా పంచమ స్థానమందు రజితమూర్తిగా అశుభుడుగా సంచారం వలన ప్రయత్న కార్యములు నెరవేరుకుండుటయు, మనోవిచారమును, జ్ఞాతులతో వ్యాజ్యము, నీచ స్త్రీ పరిచయము వలన కష్టములు సంభవించుటయు మొదలగు అశుభఫలితములు కలుగును. శని రజితమూర్తి అయినందున చెడుఫలితముల తీవ్రత ఉండదు. శుభము నీయగలడు. గత సంవత్సరంలో అనుభవించిన పాట్లు తొలగునట్లునూ జీవతాశయసిద్ధి కల్గు సత్ఫలితములనిచ్చును.

రాహువు మే 18నుండి వత్సరమంతా చతుర్థములో తామ్రమూర్తిగా అశుభుడుగా సంచారం వలన అస్థిరబుద్ధియును, శరీరమున వాతాధిక్యము. స్త్రీమూలక కలహకారణములు, ప్రయత్న కార్యవిఫలము మొదలగు చెడు ఫలితములు కల్గును.

కేతువు మే 18నుండి వత్సరమంతా రాజ్యంలో తామ్రమూర్తిగా అశుభుడుగా సంచారం వలన మనస్సు నందు సంతోషము, భోజన సౌఖ్యము, శరీరబలం, కష్టముల తొలగిపోవుట మొదలగు శుభ ఫలితములు కల్గును.

ఈ రాశి జాతకులకు మిగతా గ్రహములలో బుధుడు కుజుడు - గురువు - శని - రాహువులు అశుభులుగాను రవి శుక్ర - కేతులు శుభాశుభ మిశ్రమంగా సంచారం వలన అన్ని రంగాల వ్యాపారాలలో ఆశించిన ఫలితాలు రాక ఇబ్బందులుపడుతారు. అధిక పెట్టుబడులు పెట్టడం వ్యాపారాలలో మంచిది కాదు. ఆదాయంకు మించి ఖర్చులుంటవి కావున ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. చోరుల వలన - అగ్నిమూలకమున ప్రమాదాలు సంభవించే సూచనలున్నవి

వృశ్చికరాశి జాతకులకు ధనపంచమాధిపతి అయిన గురువు 8వ ఇంట సంచారం ధన పరముగా అనుకూల మైనదికాదు, తలపెట్టిన పనులు నిలిచిపోతాయి. ఆరోగ్యం క్షీణించ వచ్చు. ఖర్చులు పెరుగుతాయి. అక్టోబర్ మాసంలో భాగ్యస్థాన సంచారం తలచిన అన్ని పనుల్లో విజయాన్ని

తెస్తుంది. గురుడు అష్టమ స్థానం సంచారం సానుకూల వాతావరణాన్ని అదృష్టాన్ని ఆశావాద దృక్పథాన్ని కలిగిస్తుంది. సంతానం గురించి కొంతమేరకు ఆందోళన ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. వ్యాపారస్తులు తమ ఆదాయాన్ని పెంచుకుని పురోగమించ గల్గుతారు. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు కొంత మేరకు ప్రయోజనాన్నిస్తాయి. వృత్తి విషయాలు ఆశాజనకంగా ఉంటాయి.

రాహు సంచారం ప్రభావం వలన ఛాతీ ఊపిరితిత్తుల సంబంధ సమస్యలు ఎదురవుతాయి. కుటుంబ వాతావరణం కొంతమేరకు అసమతుల్యతకు లోనవుతుంది. వృశ్చికరాశి వారికి, కేతువు దశమస్థానంలో యుండుట వలన మిశ్రమ ఫలితాలను ఇస్తుంది. ఉద్యోగ విషయాల్లో ఉద్రిక్తత, సంఘర్షణలు ఉంటాయి. కుటుంబ సభ్యుల మధ్య మాత్రం ప్రేమ అభిమానాలు వెల్లివిరుస్తాయి. వృత్తి వ్యాపారాలు మిశ్రమంగా సమతుల్యంగా ఉంటుంది. కేతువు శుభత్వం వలన పై దుష్టఫలితములలో కొంత తీవ్రత తగ్గుతుంది. కొన్ని గ్రహాలు శుభ యోగాలను ఇస్తుంటే మరికొన్ని చెడు ఫలితాలను ఇస్తున్నాయి. కావున మిశ్రమంగా వుంటుంది అని చెప్పవచ్చు. ముఖ్యంగా మీరు చేసే సత్ ఖర్మలు ప్రధానమైన ప్రభావం చూపుతాయి. చివరలో వ్రాసిన పరిహారాలు తప్పక ఆచరించండి. తద్వారా చెడుఫలితముల నుండి బయటపడగలరు. గణపతి, సుబ్రహ్మణ్య ఆరాధన మిమ్ములను అడ్డంకులను తొలగించి ప్రతిబంధకాల నుంచి కాపాడి ప్రగతి పథంలో ఉంచుతుంది. ఈ రాశి వారి అదృష్ట సంఖ్య 9.

నెలవారీ ఫలితములు

**2025 ఏప్రిల్** - ఈ మాసం మీరు కళ్యాణాది శుభకార్యాల నిర్వహణకు మార్గం సుగమం చేస్తుంది. పరంపరాగత కార్యక్రమాలు కుటుంబంలో ఆనందాన్ని, శ్రేయస్సును తీసుకువస్తాయి. మీ గృహంలో జరిగే శుభకార్యాలు, కుటుంబ సభ్యులకు కొత్త అనుభూతులను, ఉత్సాహాన్ని తెస్తాయి. ఉద్యోగస్థులు అధిక శ్రమచేయాల్సి వస్తుంది. చేసినా గుర్తింపు ఉండదు. విద్యార్థులు శ్రమచేత విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు ఉన్నాయి . రాజకీయ నాయకులకు తమ ప్రణాళికలు అమలుకై యత్నించాలి. నూతన పెట్టుబడులకు అనుకూల కాలం కాదు. షేర్ మార్కెట్ లభిస్తుంది. ఖర్చులు పెరుగుతాయి జాగ్రత్త .

**2025 మే** - ఈ మాసం శారీరక అసౌకర్యం లేదా అనారోగ్యం కారణంగా కొన్ని ఇబ్బందులు కలుగవచ్చు. ఇది ఒత్తిడి, పోషకాహార లోపం, లేదా క్రమరాహిత్యం వల్ల కావచ్చు. ఆరోగ్యం విషయంలో చిన్న చిన్న లక్షణాలను కూడా నిర్లక్ష్యం చేయకండి. సమయానికి వైద్య సలహా తీసుకోవడం మరియు ఆహార నియమాలు పాటించడం ముఖ్యం. విద్యార్థులు అధిక శ్రమ చేయనిదే విజయం సాధించలేరు. ఉద్యోగస్థులకు , వ్యాపారస్తులకు అనుకూల సమయం. షేర్ మార్కెట్ మంచి లాభాలనిస్తుంది.

**2025 జూన్** - ఈ మాసంలో మీరు ప్రమోషన్, కొత్త బాధ్యతలు, లేదా ఉన్న ఉద్యోగం లోనే మంచి గుర్తింపు పొందే అవకాశం ఉంది. కానీ ఇది అధిక శ్రమ వల్లనే సాధ్యం. విద్యార్థులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు, అందరు జాగ్రత్తగా మెలుగుతూ పట్టుదలతో అధికశ్రమ చేయనిదే ఏ పని పూర్తి చేయలేరు. ఎన్నో అడ్డంకులు ఎదుర్కోవలసి వస్తుంది. కుటుంబ సహకారం ఉండదు. అంతే కాక సోదర మిత్రులందరు తాత్కాలిక విరోధులుగా మారుతారు లేక అభిప్రాయ భేధాలు రావచ్చు. భాగస్వామ్య వ్యాపారాలు అభిప్రాయ భేదాలతో విడిపోతారు. నిరుద్యోగులకు నిరాశే కలుగుతుంది. కొన్ని గ్రహములు రవి - గురు - బుధులు సువర్ణమూర్తులైనందు న పై చెడు ఫలితముల తీవ్రత కొంత మేర తగ్గవచ్చును. షేర్ మార్కెట్ కొంత మేరకు లాభాలనిస్తుంది.

**2025 జూలై -** . ఈ మాసం చాలా జాగ్రత్త వహించాలి. పర స్త్రీ లేక నీచ స్త్రీ సాంగత్యం వల్ల కుటుంబ కలహాలు సంఘంలో ప్రతిష్ఠ దెబ్బతింటుంది. కావున ఈ విషయంలో జాగ్రత్త పడాలి. విద్యార్థులు పట్టుదలతో కృషిచేస్తే నే ఆశించిన ఫలితాలు రావటం కష్టం కాబట్టి బాగా దీక్షతో కృషి చేయాలి. మానసిక స్థిరత్వం ఉండదు. స్త్రీల సహచర్యానికి దూరంగా ఉండాలి. రాజకీయనాయకులకు ఏ మాత్రం అనుకూలం కాలం కాదు. షేర్ మార్కెట్ లాభించదు. మీరు **ఆలయ కార్యక్రమాల్లో** చురుకుగా పాల్గొనడం వల్ల **మంచి కలుగును . వీలైనంత ఆధ్యాత్మికం గా ఉండే ప్రయత్నం చేయండి.**

**2025 ఆగస్ట్** - ఈ నెలలో మీరు ఆధ్యాత్మికత, నమ్మకాలు, మరియు పరమాత్మ జ్ఞానం వంటి విషయాలపై ఆసక్తి చూపుతారు. కొత్త ఆధ్యాత్మిక పుస్తకాలు చదవడం లేదా ప్రవచనాలు వినడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకుంటారు. కార్మికులు, ఉద్యోగులు ఓపికతో విధులు నిర్వహించాలి. స్త్రీలకు అన్నిరంగాలలో అనుకూలంగా ఉంటుంది. విద్యార్థులకు పట్టుదల అవసరం. లేకుంటే విజయం సాధించలేరు. రాజకీయ నాయకులకు అంత అనుకూలం కాదు. షేర్ మార్కెట్ లాభిస్తుంది. దీర్ఘ కాలిక పెట్టుబడులు అన్వేషించ వచ్చు. మీరు చుట్టూ ఉన్నవారిని ప్రేరేపించే వ్యక్తిగా మారతారు. మీ నమ్మకాలు మరియు ఆధ్యాత్మిక మార్గదర్శనం తో అందరికీ ప్రేరణ కలిగిస్తారు.

**2025 సెప్టెంబర్** - ఈ మాసంలో ఇన్ఫెక్షన్లు, జ్వరాలు, లేదా మలేరియా వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఇవి మీ దైనందిన కార్యక్రమాలను ప్రభావితం చేయవచ్చు, కాబట్టి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఔషధ సేవనం తప్పనిసరి అవుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించే

అవకాశం ఎక్కువ. బుధుడు సువర్ణమూర్తి అయినందున అన్ని వ్యాపారాలు మామూలు లాభాలనిస్తాయి. స్త్రీలకు అన్నిరంగాలలో అనుకూలంగా ఉంటుంది. విద్యార్థులు క్రమశిక్షణతో కృషి చేయాలి, స్త్రీల సాంగత్యం నుండి దూరంగా ఉండడం మంచిది. మానసిక చింత అధికంగా ఉంటుంది. . షేర్ మార్కెట్ అంతగా లాభించదు.

**2025 అక్టోబర్** - ఈ మాసంలో అగ్ని సంబంధిత ప్రమాదాల సూచనలు కనిపిస్తాయి. మీరు కఠినమైన శారీరక శ్రమ చేయాల్సి వస్తుంది. మీ పని ప్రదేశం లేదా వ్యక్తిగత జీవితం లో వివాదాలు లేదా సంఘర్షణలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ఇది మీ సంబంధాలను మరియు వృత్తి పరమైన పరిస్థితులను ప్రభావితం చేయవచ్చు. వ్యాపారాలలో ఆశించిన లాభాలుండవు. ఆర్థిక క్రమశిక్షణతో కృషి చేయనిదే వ్యాపారాలు ముందుకు సాగవు. చిరువ్యాపారాలు కూడా నష్టాలనిస్తాయి. విద్యార్థులకు అధికశ్రమ చేయనిదే విజయం చేరుకోలేరు. కుటుంబ ఆరోగ్యాలు జాగ్రత్త. మధ్య వర్తిత్వాలకు వెళ్ళకండి. షేర్ మార్కెట్ మామూలు లాభాలనిస్తుంది.

**2025 నవంబర్** - ఈ మాసంలో గురువు ఒక్కడే శుభుడు. ఈ మాసం మీరు సమర్థత, నిర్ణయ సామర్థ్యం, మరియు నేతృత్వ లక్షణాలతో ముందుకు సాగుతారు. మీరు తీవ్ర ధోరణితో, నియంత్రణ కలిగించే స్వభావంతో వ్యవహరించవచ్చు. ఆరోగ్యపరంగా చర్మ సమస్యలు, ముఖ్యంగా ఇన్ఫెక్షన్లు కలుగుతాయి. వీటిని గమనించి సమయానికి వైద్య చికిత్స తీసుకోవడం అవసరం. భాగస్వాములతో జాగ్రత్త. స్వయంగా వ్యాపారాలు పరిశీలించండి. ఇతరులను నమ్మరాదు. వ్యవసాయదారులకు కొంత అనుకూలం,ఉద్యోగులు ప్రభుత్వ నిర్ణయాల వాళ్ళ ఇబ్బందులపాలగుదురు. విద్యార్థులు క్రమశిక్షణతో కృషి చేయాలి. షేర్ మార్కెట్ మామూలు లాభాల నిస్తుంది.

**2025 డిసెంబర్** - మీరు వాస్తవాలను వివిధ కోణాల్లోంచి పరిశీలించి, సత్యాన్ని తెలుసుకోవడానికి తీవ్ర కృషి చేస్తారు. కొత్త విషయాలు నేర్చుకోవడంలో మీరు చాలా తపన చూపుతారు. విద్య, నూతన నైపుణ్యాలు, లేదా సాంస్కృతిక అన్వేషణ మీకు కొత్త అనుభవాలను అందిస్తుంది. ఈ మాసం మీకు విదేశీ ప్రయాణాలకు మరియు విహార యాత్రలకు అనుకూలంగా ఉంటుంది. మీరు శారీరక మరియు మానసిక ఆరోగ్యం పట్ల సానుకూల ఫలితాలను అనుభవిస్తారు. స్త్రీలకు అన్నిరంగాలలో అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగులకు కొంత మేలు జరుగవచ్చు. విద్యార్థులకు అధికశ్రమ చేయాలి. రాజకీయంగా అనుకూల సమయం కాదు. షేర్ మార్కెట్ లాభిస్తుంది.

**2026 జనవరి** - ఈ మాసం మీరు ప్రణాళికాబద్ధంగా పని చేసి, మీ తలపెట్టిన పనులను సమయానికి పూర్తి చేయగలుగుతారు. కష్టం మీద ప్రమోషన్, కొత్త బాధ్యతలు, లేదా మంచి అవకాశాలు పొందే అవకాశం ఉంది. ఈ నెలలో మీరు ఆర్థిక పరంగా మరియు వ్యక్తిగతంగా లాభాలను మధ్యస్థంగా పొందుతారు. నిరుద్యోగులకు నిరాశే ఎదురౌతుంది. షేర్మార్కెట్ లాభించదు.

మీ సామాజిక ప్రతిష్ఠ మరియు ప్రత్యేక గుర్తింపు ఈ మాసంలో మరింత పెరుగుతుంది.

**2026 ఫిబ్రవరి -** ఈ మాసంలో మీరు **అనుకోని ఖర్చు తో, వస్తువుల కొనుగోళ్లు**, లేదా **ఇతర భౌతిక అవసరాలను** తీర్చుకునే ప్రయత్నం చేస్తారు . **విద్యార్థులకు అనుకూలం కాదు షేర్ మార్కెట్ లాభించదు.** మీ **పొదుపు** లేదా **వివేకంతో చేసిన ఖర్చులు** మీకు దీర్ఘకాలిక ప్రయోజనాలు అందిస్తాయి. పెట్టుబడులకు అనుకూలం కాదు. ఉద్యోగం కాస్త సంకటంలో పడవచ్చు. ఎప్పుడు లేని విధంగా మీ పై అధికారులు లేక తోటి ఉద్యోగస్థుల నుండి ప్రతికూల పరిస్థితి చూడవచ్చు. నిదానం గా ఒదిగి మీ పని మీరు చేసుకుంటూ పోతే అన్నీ సర్దుకుంటాయి. ధ్యానం కొంత ఉపశమనం ఇస్తుంది.

**2026 మార్చి** - ఈ మాసం మీరు పొట్టకు సంబంధించిన రుగ్మతలు, ఉదాహరణకు అజీర్తి, పిత్త సంబంధిత సమస్యలు, లేదా కడుపు వ్యాధులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఆహార అలవాట్లలో జాగ్రత్తలు అవసరం. మీ ఆందోళన, మానసిక ఒత్తిడి, లేదా దైనందిన జీవితంలోని సమస్యలు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. మానసిక ప్రశాంతత కోసం ప్రయత్నాలు చేయడం అవసరం. విద్యార్థులు అధిక శ్రమ చేయాలి. రాజకీయంగా కొంత మేలు జరగచ్చు. షేర్ మార్కెట్ లాభిస్తుంది.

పరిహారాలు

1. గురు - శని - రాహు - బుధ – కుజ గ్రహముల శ్లోకములు జపం చేయుట మంచిది.

2. శ్రావణ – మాఘ మాసాలలో రుద్ర పారాయణం మరియు శక్తి వున్న నవగ్రహ, రుద్ర హోమం చేయించండి.

3. పంచాక్షరీ - 36 వేలు జపం చేయటం శుభ ఫలితమును ఇచ్చును.

4. సుందరకాండము 7 రోజులలో పూర్తి చేసేలా – సంవత్సరం లో 3సార్లు పారాయణం చేయించండి లేక వినండి.

5. ఓం క్ష్మ్రౌం సర్వోపద్రవ భంజనాయ శ్రీ అష్టముఖ గండబేరుండ సుదర్శన లక్ష్మీనారసింహ్మాయ ఓం సహస్రార హుం ఫట్ స్వాహా - ఈ మంత్రం 37 వేలు జపం 3600 హోమం చేసిన తీవ్ర అనారోగ్యం మరియు మరణ భయం తగ్గును.

నిత్య జీవితం లో  కష్టాల విముక్తికై రోజు ఉదయ/సాయం స్నానానంతరము ఈ మంత్రాన్ని వీలైనన్ని సార్లు పారాయణం చేసుకోగలరు. "ఓమ్ నమో నారసింహ్మాయ నమః ". పై పరిహారాలు చేయించుకున్న అశుభ ఫలితాలు తగ్గి శుభము కలుగును.

పంచాంగ కర్త : డా భువనగిరి మురళీ కృష్ణ శర్మ సిద్ధాంతి . నార్త్ కరోలినా . 3365176268.